# జీరంజీవ్రువి

జి. నాగరత్నం

పగలు—రేయి సమరానికి సంధి సూచకంగా సంధ్యాకాలమైంది.

"హలో నేస్తం!!"

"హాయ్ మిత్రమా!"

'బాధ', 'ఆనందం' రెండూ కల్సుకుంటూ పల్కరించుకున్నాయి. వాటి ముఖాల్లో ఏదో దిగులు!! "ఏమిటో మన బతుకులు? పగలంతా ఎండలో, వడగాలిలో తిరుగుతూ నువ్వు బిజీ అయిపోతావ్ అపుడు నేనేమో మాట్లాడే దిక్కేలేక, శూన్యంలో చూస్తూ అబ్బా, ఎంత బోర్!!" విసుక్కుంది 'ఆనందం'. అది వింటూనే కస్సుమంటూ లేచింది 'బాధ'

"మరి నువ్వు మటుకు! సాయంకాలం దాటడమే ఆలస్యం! ఏ చల్లగాలిలోకి వెళ్కేసో, చందమామ పైకి ఎక్కేసో మాయమైపోతావ్... అప్పుడెవరు చూస్తారు. ఒంటరితనంలో ఎంత వేసారిపోతావ్!?"

"నిజమే! ఏదో సంధ్యా సమయముంది కాబట్టి మనస్సులు విప్పి మాట్లాడుకోగలుగుతున్నాం! అయినా మన జీవితాలకు బొత్తిగా స్థిరత్వమే లేకుండా పోయింది. ఇలా పగలు రేయి చక్రభమణంలో ఎంతకాలమిలా కుదురులేకుండా తిరుగుతాం?" దిగులుగా అంది ఆనందం.

అవును మన జీవితాలకీ సార్థకత కావాలి, మనని ఆస్వాదించేవాళ్ల సాన్నిధ్యంలో మన వునికిని స్థిరపరచుకోవాలి... కానీ ఎలా?!

రెండూ ఆలోచనల్లో మునిగిపోయాయి.

ఐడియా ఈ గాలీ నీరూ ప్రకృతిని వదిలేసి మనిషిలోకి ప్రవేశిస్తే?"

"ఓకే బావుంది ఆలోచన! నవరసాలకి స్పందించేది మనిషి ఒక్కడే అంటారు కదా! మన లక్ ఎలా వుందో చూసుకుందాం!!

కొంచెం సేపు తర్జనభర్జనలయ్యాక అటుగా కార్లో వెళ్తున్న ధనిక యువతి 'ప్రీతి'లోకి 'ఆనందం' నడిచి వెళ్తున్న పేద అమ్మాయి 'గంగి'లోకి 'బాధ' ప్రవేశించి వీడ్కోలు చెప్పుకున్నాయి.

* * *

ప్రీతికారు మూడంతస్థుల మేడ ముందు ఆగింది. రిజల్ట్స్ పేపరులో తన నెంబర్ కనబడలేదన్న కోపాన్ని హైహిల్స్‌పై చూపిస్తూ ధనధనా మేడమెట్లు ఎక్కింది. అడ్డంగా వున్న టీపాయ్‌ని లాగిపెట్టి తన్ని ఫోంబెడ్‌మీద అడ్డంగా పడిపోయింది "చిన్నప్పుడు గాడిదపాలు సీసాలకొద్దీ పట్టేంటారు అమ్మగారికి ఆరోగ్యం సంగతేమోగానీ కాళ్ళ జాడించడం మటుకు బాగావంటపట్టినట్టుంది" ఊపిరి బిగబట్టి దూరంగా వెళ్లి నుంచుంది 'ఆనందం'.

"ఉఫ్! ఉక్కబోత! చెమట! వెధవ గాలంతా కట్టగట్టుకుని ఎక్కడ చచ్చిందో?" విసురుగా లేచి ఎయిర్‌కూలర్ వైపు చూసింది.

ఆమె అహంకారానికి దురుసుతనానికి సాక్ష్యంగా అరవైనాలుగు సొట్టలతో దీనంగా దర్శనమిచ్చింది కూలర్. హూంకరిస్తూ పైకి చూసింది. సీలింగ్ ఫాన్ ఆవిడ అరుపులకెపుడో వురేసుకుని చచ్చినట్లు జీవచ్ఛవంలా వ్రేలాడుతుంది.

"ఛ...ఛ! ఏ అమెరికాలోనో పుట్టుండాల్సింది. ఖర్మకాలి... ఈ డర్టీ ఇండియాలో... ఎలా పుట్టానో ఎలా నెట్టుకొస్తున్నానో...హు డబ్బుండి ఏం లాభం? సుఖమా... శాంతా?" కాళ్లనుమరోసారి జాడించి బెడ్‌మీద వుస్సురంటూ వాలింది. యుద్ధం తర్వాతి ప్రశాంతత అలముకుంది అక్కడ.

"హమ్మయ్య! ఇప్పటికి వీలు దొరికింది!" మెల్లగా కదిలి కిటికీలోంచి బైటకు చూసింది 'ఆనందం'.

ఎక్కడో 'గుల్‌మొహర్' చెట్టు చివరి కొమ్మ ఆకుల్లో ముడుచుకుని దాక్కున్న చల్లగాలిని, చూసి, దాన్ని దోసిట్లో నింపుకుని, ఆమె ముఖంమీద సుతిమెత్తగా అద్దింది.

"హూ!!" అంటూవిసుక్కుంటూనే పేదతీరి అటు తిరిగి పడుకుంది ప్రీతి.

అంతే 'ఆనందం' మొహం రక్తం ఇంకిపోయినట్లు పాలిపోయింది.

"ఏం మనిషో! బొత్తిగా స్పందనే లేనట్టుంది. లేకపోతే చల్లగాలిని ఇంత ఇదిగా తెచ్చిస్తే నన్ను అభినందించా లా? పోనీ తనైనా కాస్త ఆనందించాలా? అబ్బే ఆ లక్షణాలేం లేవ్‌గానీ హు అట హు?" తనలో తనే గొణుక్కోసాగింది.

"ఈమె మనస్సులో ఇంపుగా ఇల్లు కట్టుకుందామని ఎంత ఆశపడింది. నేనందించే సంతోషాన్ని స్వీకరించే స్పందనే లేదు ఈ రాతి గుండెలో! సీతాకోకచిలుకని చూసి కేరింతలు కొట్టడంపోయి ఒకప్పుడు గొంగళీ పురుగు కదా అని మొహం చిట్లించుకున్నే రకంలా వుంది. గొప్పోళ్ల దగ్గరంతా సంతోషమే... ఆ సంతోషంలో నా ఆనంద ప్రతిబింబాన్ని చూసుకుని... ప్రతిస్పందించాలనుకున్నా! ఖర్మ... ఇంకొక్క క్షణం ఇక్కడ వుంటే గుండాగి చావడం ఖాయం!!" భయంగా ఆమెవైపు చూస్తూ అనుకుంది ! 'ఆనందం'.

నిద్రలోనే విసుక్కుంటే ఇటు తిరిగింది ప్రీతి.

"హమ్మో... రెడీ... వన్ టూ త్రీ!" వెనక్కి తిరిగి చూడకుండా ఒకటే పరుగు తీసింది.

* * *

గంగి [redacted] గుడిసెలోకి వచ్చి[redacted]

ఆ రోజు మరింత సంతోషంతో వెలిగిపోతోంది. అడుగు కుండలో దాచుకుంటున్న చిల్లర పైసల్ని కుప్పేసి ఆరోజు సంపాదించిన రూపాయి బిళ్లలో కల్పిలెక్కేసింది.

పది రూపాయలకు మూడున్నర తక్కువ.

వుస్సురంటూ తల పట్టుకుని కూలబడిపోయింది గంగి.

అంతసేపు సమయం కోసం చూస్తున్న 'బాధ' చంకలుకొట్టుకుంటూ ఆమెలోకి ప్రవేశించింది.

"ప్చ్! ఈ రోజుతో పద్రూపాయలు కూడబెట్టగలననే అనుకుంది!" ఆమె ముఖం ముడుచుకుపోయింది అదీ కొన్ని సెకన్లే!

ఆ మూడున్నరేగా! ఎంతలో సంపాదించడం! రేపు మరికాస్త పెందరాళే బయల్దేరి కొండల్లోకి పోతే సరి! గంపలకొద్దీ దొరుకుతాయి అడ్డాకులు! ఇంకా పది రోజులుంది బతుకమ్మ పండుగ! అప్పటికల్లా పైసలు కూడపెట్టి 'జూకాలు' కొనుక్కోలేనా?!" తృప్తిగా సర్దిచెప్పుకుంది.

గంగి ముఖం తేటపడి కళకళలాడగానే 'బాధ' బిత్తరపోయి దూరంగా జరిగింది. అయినా పట్టుదలగా మూతి బిగించి చుట్టూ చూసింది.

చాపమీద చల్లముంత... దానికి మూత లేదు.

హుషారుగా ఈలవేసి వుందామా, వూడదామా అన్నట్లు పైన వ్రేలాడుతున్న బల్లిపిల్లని ఆ చల్లముంతలో పడేటట్టు చేసింది. అంతే!!

అయ్యయ్యో! గిన్నెడు మజ్జిగ! ఆకలిగా వుందని ఇంకేదో బారణాపెట్టి కొనుక్కుంది!" మజ్జిగంతా పారబోస్తూ దుఃఖిస్తున్న ఆమెని చూస్తుంటే చచ్చేంత సంతోషమేసింది 'బాధ'కి. కానీ అదీ కొన్ని సెకన్లే!

వెధవ మజ్జిగ పోతే పోయింది. బాధపడే తిరిగొస్తాయా... ప్రాప్తం లేదనుకోవాలంతే! అయినా ఆకలి తీరాలంటే చల్లే కావాలా... ఏంది? ఎదురుగా చెట్టుకి బోల్డన్ని సీమచింతకాయలు! ఎర్రగా పండి, ఎలా విచ్చుకున్నాయో! అయన్నీ కోసుకుతింటే చాలు... తీయగా కడుపునిండిపోద్ది" గంగి ముఖంలో మళ్లీ

మూతి బిగించి చుట్టూ చూసింది. చాప మీద చల్లముంత... దానికి మూతలేదు. హుషారుగా ఈల వేసి వుందామా, వూడదామా అన్నట్లు పైన వ్రేలాడుతున్న బల్లి పిల్లని ఆ చల్లముంతలో పడేటట్టు చేసింది. అంతే!!



హాస్తే హాస్తే రోనా!!''

హుషారుగా పాటని హమ్‌చేస్తూ... సైకిల్ పై స్పీడ్‌గా వస్తున్నాడో యువకుడు.

ఖంగారుగా ఒక గెంతు గెంతి ప్రక్కకు తప్పుకున్నాయి 'ఆనందం', 'బాధ'! అతని పాటవి వింటూ తేరిపారి చూసాయి!! రెండింటి మొహాల్లో ఏదో సంతృప్తి!!

ఇతని చొక్కాపై కనబడకుండా కుట్టిన అతుకుల్ని చూస్తుంటే అంత గొప్పవాడిలా అనిపించడంలేదుకదూ! అవుననుకో, కానీ ఇతని దాబూదర్పం చూస్తుంటే మరీ అంత పేదాడిలాగా కూడా కనబడ్డంలేదుగా!

అయితే ఈ మానవుడు ఖచ్చితంగా మధ్యతరగతి రకమే!'' సంతోషంతో మురిసిపోయాయి. అంతే!! ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా అతనిలో లీనమైపోయాయి. విడివిడిగా కాదు. జంటగా చేట్టాపట్టాలేసుకుని!!

అలా ఆ మధ్యతరగతి బ్రతుకుల్లో పాలూనీళ్లలా కలసిపోయి సంతోషంలో నవ్వులై విరుస్తూ సంతాపంలో కన్నీరై కురుస్తూ అలా చిరంజీవులుగా వర్ధిల్లుతున్నాయి.

వెలుగు. 'బాధ'కి ఏం చేయాలో తోచక చాలాసేపు తలకొట్టుకుంటూ మదనపడింది. గింజుకుంది...

"ప్చ్! వీదోళ్ల దగ్గరన్నీ బాధలే... ఆ కష్టాలకు కుమిలిపోయి కన్నీళ్లు రాలిస్తే...దోసిళ్లలో త్రాగుతూ ఇక్కడే బ్రతుకుదామనుకుంది. ఎండిన విత్తనాన్ని మరింత తేమ నేలలో పాతేసి, తొక్కి కుళ్లిపోయేట్లు చేయాలనుకుంటే నేలను చీల్చుకుని, మొలక తలయెత్తి ఎక్కిరించే గడుసు మొలకలా వుంది. ఈ అమ్మాయి వాలకం చూస్తుంటే ఏడ్చేవాళ్లను మరింత ఏడిపించుకు తినొచ్చేమోగాని, బాధల్లోనే ఆనందాన్ని చవిచూసే వాళ్ళ జోలికి వెళ్లడమంత బుద్ధితక్కువపని మరోకటి లేదు. తల్లీ! నీకు నీ సంతృప్తికీ ఓ దణ్ణం. మళ్ళీ ఈ ఛాయలకొస్తే ఒట్టు'' అంటూ పరుగు లంకించుకుంది 'బాధ'.

* * *

క్రిందమీదపడి ఒగరుస్తూ చెమటలు కక్కుకుంటూ పరుగెత్తుకొస్తూ... ఒకటికొకటి ఎదరుపడ్డాయి. ఇద్దరిలో ఆశ్చర్యం... ఆనందం! జరిగిన సంగతులు చెప్పుకుని గాఢంగా నిట్టూర్చాయి.

"కష్టాల్లో కనురెప్పల అంచులనుంచి కన్నీళ్లు జాలువారడం, ఆనందంలో మనస్సు స్పందించి నవ్వులు చిందించడం... ఇవే అసలైన మనిషి లక్షణాలు! ఇలాంటి మనిషే మనకు కావలసింది!'' రోడ్‌పైనే నించుని సీరియస్‌గా మాట్లాడుకోసాగాయి.

"రోతే రోతే హస్‌నా సీఖో...